
## కార్తీక మాసంలో వినాయకుడి ఆదాయం రూ. 45,21,417లు




అయినవిల్లి,నవంబర్24 ( ప్రభాత వార్త ) : కార్తీకమాసం సందర్భంగా అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారికి 2022 అక్టోబర్ 26 నుంచి 2022 నవంబర్ 23 వరకు ఆలయంలో స్వామి వారికి వివిధ హూండీల ద్వారా రూ.45,21,417లు లభించినట్లు ఆలయ ఇఓ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు.అభిషేకంలు రూ..2,00,400లు,దర్శనం రూ.5,01,600లు, సేవలు రూ..3,93,660లు ,కానుకలు రూ.31,810లు ,ప్రసాదం విక్రయం రూ..10,97,080లు , అక్షరాభ్యాసం రూ..25,800, అన్నప్రసాదం రూ..22,70,147లు కేశఖండన రూ.920లు వచ్చాయని ఇఓ తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ : మాజీమంత్రి గొల్లపల్లి



సఖినేటిపల్లి నవంబర్ 24, ప్రభాత వార్త: అప్పనారామునిలంక లో గ్రామశాఖ అద్యక్షులు బత్తుల రవీంద్రనాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్రంలో ప్రజలు భయాందోళనతో ఉన్నారన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, సామాన్య ప్రజల కష్టాలు తెలుసుకోలేని అజ్ఞానంలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలన లో కేవలం లక్షా ఇరవై ఆరు వేల కోట్లు మాత్రమే అప్పు చేసి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తే, ప్రస్తుత వైస్సార్సీపీ ప్రభుత్వం సుమారు ఏడు లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా చేసిందన్నారు. బడ్జెట్ లో బడుగు, బలహీన వర్గాల వారికి నిధులు ఎమైపోయాయి. కాపు సామాజిక వర్గానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లిన నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమే అన్నారు. నియోజకవర్గంలో అప్పనరామునిలంక కార్యకర్తలు ఆదర్శంగా ఉండాలని, డిసెంబర్ 1వ తేదీ నుండి రాజోలు నియోజకవర్గంలో నిర్వహించబోతున్న ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పర్తి నాని, తాడి సత్యనారాయణ, చాగంటి స్వామి, తాడి మోహన్ బాబు, అప్పనరామునిలంక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాలువలో పడి గృహిణి మృతి - ఈదరపల్లి వద్ద గుర్తింపు




అమలాపురం రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త. ఈదరపల్లి కరెంటు బిల్లుల అపీసు ఎదురుగా గురువారం కాలువలో కొట్టుకు వచ్చిన స్త్రీ మృత దేహం ఉందని స్టానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు, సమాచారం తెలిసిన వెంటనే అమలాపురం రూరల్ ఎస్సై అందే పరదేశి సంఘటన స్టలానికి చేరుకుని, పోస్ట్ మార్టం నిమిత్తం మృత దేహం స్టానిక ఏరియా ఆసుపత్రి కి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విచారణ అనంతరం మృత దేహం పాలగుమ్మి వాసి మోటూరి మంగా దేవి ( 40)గా గుర్తించారు. పోస్ట్ మార్టమ్ ఆనంతరం బంధువులకు మృత దేహం అప్పగించారు. కాగా మంగళవారం చర్చి కి వెళ్లిన అమె తిరిగి ఇంటికి రాలేదని, అమె భర్త శ్రీను అమలాపురం రూరల్ పోలీస్టేషన్ లో పిర్యాదు చేసియున్నారు.

## అగ్ని బాధితులకు లయన్ వెంకటరెడ్డి చేయూత



పెదపూడి, నవంబర్ 24, ప్రభాతవార్త : ఇటీవల హరిజన పేటలో అగ్ని ప్రమాదం సంభవించిన విషయం విధితమే. ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. ఈ బాధ్యత కుటుంబాన్ని గొల్లల మామిడాడ లయన్స్ క్లబ్ శ్రీ సూర్య అధ్యక్షులు లయన్ ద్వారంపూడి వెంకటరెడ్డి( చింతవండు) పరామర్శించారు. బాధితురాలు కుటుంబానికి రూ 10 వేల రూపాయల నగదు తో పాటు 25 కిలోల బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు.

## గోదావరిలో పాడ్యమి దీపాలు వదలడానికి పోటెత్తిన భక్తులు



యానం నవంబరు 24, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం యానం గోదావరి తీరంలో కార్తీక మాసం చివరి రోజు పాడ్యమి దీపాలను వదలడానికి భక్తులు పోటెత్తారు.తెల్లవారుజామున నుండి భక్తులు గౌతమి గోదావరిలో పుణ్య స్నానమాచరించి భక్తిశ్రద్ధలతో గోదావరిలో పాడ్యమి దీపాలను వదిలారు.కార్తీక మాసం 30 రోజులు భక్తిశ్రద్ధలతో చేసిన పూజలకు పుణ్యఫలం దక్కాలని భక్తులు మహాశివుని ప్రార్థించారు. కోరిన కోర్కెలు నెరవేరాలని భక్తులు తమ ఆరాధ్యదైవం మహా శివుడుని కొలిచారు.యానాం రాజీవ్ బీచ్ శివనామస్మరణ తో మారు మ్రోగింది.

## కార్తీక మాసంలో1 కోటి 2 లక్షల 66 వేల 805 రూపాయలుఆదాయం.



ఆత్రేయపురం, నవంబర్ 24( ప్రభాత వార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఈ కార్తీకమాసంలో 1 కోటి 2 లక్షల66 వేల 805 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలై ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. కాగా గురువారం దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో 29 రోజులకు ఆలయ హుండీలను లెక్కించగా 67 లక్షల 93 వేల 142 రూపాయలు ఆదాయం మరియు 30 గ్రాముల బంగారం,887గ్రాములు వెండి, పలు విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లుతెలిపారు. ఆలయ ప్రధాన హుండీల ద్వారా56 లక్షల1 వెయ్యి 476 రూపాయలు, అన్న ప్రసాద హుండీల ద్వారా 11 లక్షల91 వేల 666 రూపాయలు లభించే అన్నారు. దేవాదాయ శాఖ తరపున పర్యవేక్షకులుగా ఎన్. వి.ఎన్.ఎన్. వి. ప్రసాదరాజు, సి హెచ్ సత్యనారాయణ, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, శనగల సత్యనారాయణ, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె రాజబాబు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# అధికారులు ఉప్పందించారు... వాహనాలు దారి మళ్ళించారు


### - అక్రమ క్వారీల గుట్టు విప్పేనా?
### - మీరు చూపించండని డిడి ఎదురు ప్రశ్న





రౌతులపూడి, నవంబర్ 24 ( ప్రభాతవార్త ): మండలంలోని ములగపూడి, ఎస్ పైడిపాల, తిరుపతమ్మ పేట, చిన మల్లాపురం, రాఘవపట్నం, జల్దాం, ఉప్పంపాలెం లో నల్ల రాయి క్వారీల వ్యాపారం జోరుగా సాగుతుంది. ఆయా గ్రామాల్లో ఉన్నటువంటి సర్వే నెంబర్లు 1,15,90,261,44,158 లో ఉన్నటువంటి నల్లరాతి గనులపై స్థానికుల కంటే స్థానికేతర్లు కన్ను పడింది. అధికారికంగా అర, ఒకటి, రెండు, మూడు హెక్టార్ల విస్తీర్ణాలను పేర్కొని ప్రభుత్వానికి నామమాత్రపు చలానా ఫీజులను చెల్లించి కొండలను దొలిచేస్తున్నారు. ఈ ప్రాంతంలో పూర్తి అనుమతులు పొందిన వ్యక్తి వ్యాపారం చేయలేడు. ఏ అనుమతులు లేని వ్యక్తులు యదేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తారు. అధికార, అనధికార క్వారీలలో రిగ్ బ్లాస్టింగ్ తోనే కొండలను గుల్ల చేస్తున్నారు. ఇక్కడ పనిచేసే కార్మికులకు భద్రత డొల్లతనం కనపడుతుంది. ఈ అధికార,అనధికార క్వారీలను పరిశీలించడానికి గురువారం భూగర్భ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఏడి విష్ణువర్ధన్, ఏజీ శ్రీనివాసరావు బృందం విచ్చేసింది. వీరి రాక సమాచారంక్వారీలు, క్రసర్ యజమానులకు ముందే ఉప్పందించడంతో ఎక్కడికి అక్కడే వాహనాలను దారి మళ్లించేశారు. ఏ క్వారీ ఎవరు నడుపుతున్నారో తెలియదు అన్న విషయాన్ని ఆయా అధికారులకు వెల్లడించడానికి గుట్టు చప్పుడు గా ఉన్నారు. పైగా ఇక్కడ క్వారీలు నామమాత్రంగానే జరుగుతున్నాయని చూపించడానికి వాహనాలను దారి మళ్ళించారని విషయాన్ని స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పది రోజులపాటు క్వారీ ప్రాంతాలను పరిశీలిస్తామని డిడి మైన్స్ తెలిపారు. దీనిపై అనధికార క్వారీలను తనిఖీ చేస్తారా అని స్థానిక విలేకరులు ప్రశ్నించగా మీరు చూపించండి అని ఆయన ఎదురు ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉంది. ఈ తనిఖీ లో అక్రమ క్వారీల వ్యాపారం గుట్టు విప్పేనా అనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మల్లంపేట క్వారీలో ఒక వ్యక్తి మృతి చెందగా, ఇద్దరు వ్యక్తులు గాయపడిన సంఘటన స్థానికులను కలవరపరిచింది. రోడ్డు మెటల్ గా పేర్కొని భారీ బండరాలను కాకినాడ సెజ్ కు తరలిస్తున్నారు. వీటి పైన అధికారులు పరిశీలించాలని పలు గ్రామస్తులు కోరుతున్నారు.

## బిఓబి ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీ ట్ కార్యక్రమం




రాజమహేంద్రవరం సిటీ, నవంబర్ 24, ప్రభాతవార్త : రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలో బ్యాంక్ ఆఫ్ బరోడా( బి ఓ బి ) ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీ ట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని శాఖలు తమ ఖాతాదారులను కలిసి వారి నుండి విలువైన అభిప్రాయాలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో మెరుగైన సేవలు చేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాజమహేంద్రవరం రోటరీ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బి ఓ బి ప్రాంతీయ అధికారి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కే విజయరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బిఓబి కు 44 శాఖలు ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం 6 వేల కోట్లు బిజినెస్ చేస్తున్నట్లు తెలిపారు. వ్యాపారస్తుల కోసం ప్రత్యేకంగా ఎం ఎస్ ఎం ఈ సెల్ ఏర్పాటుచేసి త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తున్నట్లు వివరించారు.జిల్లాలో ఎక్కువగా స్వయం సహాయక సంఘాలకు రుణాలు, బంగారు లోన్లు, వ్యవసాయదారులకు ట్రాక్టర్ లోన్లు, పౌల్ట్రీ లోన్లు, గోడౌన్ లోన్లు, రిటైన్ లోన్లు హౌసింగ్ లోన్లు, కారులోన్లు, ఎడ్యుకేషన్ లోన్లు, వ్యక్తిగత అవసరాల కోసం పర్సనల్ లోన్లు ఇస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రాజమహేంద్రవరం పరిసర ప్రాంత ఖాతాదారులతో పాటు వివిధ శాఖల బ్యాంకు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి.....



పిఠాపురం, నవంబరు 24, ప్రభాతవార్త : అకాల వర్షాలకు వాతావరణంలో వచ్చిన మార్పులకు నష్టం వాటిల్లకుండా రైతులను ప్రభుత్వం జనసేన నాయకులు పిల్లా దీపిక శ్రీధర్ ఆదుకోవాలన్నారు. గురువారం ఆయన రైతులతో, నాయకులతో పిఠాపురం వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం దగ్గర మద్దతు ధర ఇవ్వాలంటూ నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన తెలిపారు. నిరసన కార్యక్రమంలో నాయకులు డాక్టర్ శ్రీధర్ పిల్లా మాట్లాడుతూ వైసిపి పార్టీ అధికారం కోసం ఎన్నికల సమయంలో రైతులను మోసం చేయడానికి అమలు కాని వాగ్దానాలు చేసి రైతులను నట్టేట ముంచారన్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల వలన వర్షాలు కురవడంతో కల్లాలలోనే ధాన్యం కొనేవారు లేరన్నారు. రైతులకు మంచి గిట్టుబాటు ధర ఇస్తామని నవరత్నాల పథకాలలో భాగంగా ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలలో ఇది ఒకటని వైసిపి ప్రభుత్వం కల్లబొళ్ళు కబుర్లు చెప్పింది అన్నారు. నిజానికి వైసీపీ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదంటూ కల్లాలలో ధాన్యాన్ని పట్టికెళ్ళే వారు కనిపించలేదన్నారు.దాంతో రైతులు అప్పులు ఊబిలో కూలిపోయారని అన్నం పెట్టే రైతును ఆదుకునే నాధుడు కనిపించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ధాన్యం తడవకుండా చూసేందుకు బరకాలు దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత కూడా ఎంత లోగా డబ్బులు ఖాతాలో చెల్లిస్తాదో తెలియని అయోమయ పరిస్థితిలో రైతులు ఉన్నారని శ్రీధర్ అన్నారు. రైతు చేసిన అప్పులు తీర్చలేక ఎంతోమంది అప్పులు ఊబిలో కురుకుపోయి ఆత్మహత్యలకు తెగిస్తున్నారన్నారు. జనసేన అధినాయకులు పవన్ కళ్యాణ్ ఆత్మహత్య చేసుకున్న రైతులను ఆదుకునేందుకు ముందడుగు వేస్తే విమర్శలు చేశారని మండిపడ్డారు. అంతేకాకుండా ప్రభుత్వం కొత్త నిబంధనల పేరుతో రైతులు తమ ధాన్యాలను ఆర్ బి కే ల ద్వారా నమోదు చేసుకోవాలని చెప్పడం ఇబ్బందికరమన్నారు. అలాగే నమోదు చేసిన ధాన్యాన్ని దగ్గరలో ఉన్న మిల్లర్స్ కి పంపించవలసివస్తే ఇబ్బందులే ఉండవు కానీ దూరంలో ఉన్న రైస్ మిల్లర్లకు కూడా రైతులను పంపిస్తున్నారని తద్వారా రైతుకు బారం ఎక్కువవుతుందన్నారు.దాంతో రైతుకు అదనపు భారం పడుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుకు మేలు చేసేలా నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# రాష్ట్రస్థాయి టెన్నికాయిట్కు నారాయణ ఎంపిక




రౌతులపూడి, నవంబర్ 24( ప్రభాతవార్త ): ఈనెల 22న కాకినాడ డి ఎస్ ఏ గ్రౌండ్లో జరిగిన జిల్లాస్థాయి అండర్ 14 టెన్నికాయిట్ సెలక్షన్లో రౌతులపూడి హైస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న సామన జగదీష్ నారాయణ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ ఎంపిక పట్ల విద్యార్థికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు పద్మరాజును, ప్రతిభ కనబరిచిన విద్యార్థి నారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాడి కొండబాబు, ఎస్ఎంసి చైర్మన్ జిగిరెడ్డి లక్ష్మి మాతాజీ, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# యానంలో ప్రోటోకాల్ కు తిలోదకాలు...

యానం నవంబర్24,ప్రభాతవార్త : యానం నియోజకవర్గం యానం అధికార యంత్రాంగం ప్రోటోకాల్ కు తిలోదకాలిస్తోంది. ప్రభుత్వ పరంగా ఎంతటి కార్యక్రమం జరిగిన కనీసం ఆహ్వాన పత్రాలు కూడా వేయలేని పరిస్థితిలో అధికారులు ఉండడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రాలు ముద్రించి ప్రజా ప్రతినిధులతో పాటు సంబంధిత అధికారులకు, ప్రముఖులకు అందజేసి కార్యక్రమాలకు పిలవడం సర్వసాధారణం. అయితే ఇటీవల జరిగిన పలు ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రాలు వేయకుండా కనీసం శాసనసభ్యులకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహించడాన్ని పలువురు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఘనంగా నిర్వహించే విద్యా వైజ్ఞానిక సదస్సుకు ఆహ్వాన పత్రాలు వేయకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. అదేవిధంగా ఇటీవల అటహాసంగా జరిగిన బాలల దినోత్సవ వేడుకలకు సైతం ఆహ్వాన పత్రాలు వేయకపోవడం పై తీవ్ర చర్చ జరిగింది. ప్రభుత్వ పరంగా ఏ కార్యక్రమం జరిగిన ప్రధానంగా స్థానిక శాసనసభ్యుల కు సముచిత స్థానం కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించాలి. అయితే ఇటీవల కార్యక్రమాలలో ఎమ్మెల్యేకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై ఆయన అభిమానులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా అందరి మద్దతుతో ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తిని గౌరవించకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొంటున్నారు. పలు శాఖలలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కొంతమంది అధికారులు కొందరి బెదిరింపులకు భయపడి ఇటువంటి చర్యలకు పూనుకుంటున్నారని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అధికారులే తప్పులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేయడం ఎంత మాత్రం తగదని పలువురు మేధావులు హెచ్చరిస్తున్నారు. ఇకనైనా ప్రతీ కార్యక్రమంలో ఆహ్వాన పత్రాలు ముద్రించడం, ఎమ్మెల్యేకు ప్రాధాన్యత కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై సీఎం, ఎల్జి లకు ఫిర్యాదు చేసేందుకు పలువురు సిద్ధమవుతున్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

మామిడికుదురు. నవంబర్24ప్రభాతవార్త : మామిడికుదురు మండలం లోని నగరం గ్రామం సచివాలయం.2 పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎం.పి.పి.కుసుమ వనజకుమారి, స్థానిక ఉప సర్పంచ్ అన్వర్ తాహెర్ హుస్సేన్, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రాము,పి.ఎ.సి.ఎస్. అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య కుమార్,కోఆప్షన్ సభ్యుడు నూరైన్ అబ్బాస్, ఎం.పి.టి.సి.జాలెం అనూష, నాయకులు తులా గోపాలకృష్ణ,కుసుమ శ్రీధర్, పెరుమాళ్ళ కుమార్,కడి శ్రీను,కడలి శ్రీనివాస్, కొండేటి వెంకటేశ్వరరావు,



కె. వికాస్ బాబు,ఎం.పి.డి.ఓ.కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎ.పి.సి.సి.అధ్యక్షుడుగా రుద్రరాజు ఎంపికపై హర్షం



.. మామిడికుదురు. నవంబర్24 ప్రభాతవార్త. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ ఎం.పల్లంరాజు ను ఎంపిక చేయటం పట్ల మామిడికుదురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. అమలాపురం పట్టణానికి చెందిన గిడుగు రుద్రరాజు పార్టీలో కింద స్థాయి నుండి అంచలంచలుగా ఎదిగి నేడు రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా ఎన్నికవ్వటం చాలా సంతోషకరమని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గెడ్డం వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అప్పన శ్రీరామకృష్ణ ,పార్టీ నాయకులు నీతిపూడి బాల సత్యనారాయణ,కూనపరెడ్డి కృష్ణ,వాకపల్లి రాంబాబు,తులా ఆది, మేడేపల్లి రత్నం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం చేసే నిర్ణయాలు తీసుకోండి - సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి పలివెల



సీతానగరం నవంబర్ 24 ప్రభాతవార్త : ప్రభుత్వ యంత్రాంగం పేదలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి, రాష్ట్రకమిటీ నాయకులు పలివెల వీరబాబు అన్నారు. సీతానగరం బస్టాండ్ ఆవరణలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనంతపురంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ అస్సైన్మెంట్ భూములై వంశపారంపర్యంగా వస్తూన్నవారికే అప్పగించాలని అన్నారని తమ పార్టీ దీనిని తీవ్రంగా కండిస్తూన్నదని అన్నారు. అలాగే భూములు అనుభవించేవారు స్వాధీనం చేసుకుంటే పేదలకు ఎలా న్యాయం జరుగుతుందని అన్నారు. చట్ట ప్రకారం ఏ విధంగానూ అన్యాక్రాంతం కాకూడదని చట్టం చెబుతూన్నా కొందరు ఉద్దేశపూర్వకంగా రికార్డులు మార్చేసి పేదలను మోసం చేసి దనవంతులే అనుభవిస్తూన్నారని ప్రస్తుతం ముఖ్యమంత్రి ప్రకటన పేదలకు శరాఘాతంగా మారి లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కకుండా పోతున్నదని అన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన న్యాయం జరిగేవరకూ నిరసన దీక్షలు చేపడతామని అన్నారు. పేదలకు ఇళ్ళు ఇస్తామని చెప్పి మడమ తిప్పేసినట్లు కాకుండా భూముల విషయంలో సరైన న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరుతూన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, నియోజకవర్గ అధ్యక్షుడు సిద్దే నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి, ముమ్మిడివరపు ఐశ్వర్య,సిద్ధే రామకృష్ణ, బోగవల్లి రాజు, డొల్లా పాపారావు,కొండుపూడి ఆదిలక్ష్మి, కొత్తపల్లి ఏసమ్మ, ఎల్ ఎన్ మూర్తి, పెద్దాపురం నియోజకవర్గ అధ్యక్షుడు పలివెల లోకేష్ తదితరులు పాల్గొన్నారు..

## చంద్రబాబుని కలిసి డాక్యుమెంట్ రూపంలో అందించానన్న బర్ల.బాబురావు

కోరుకొండ నవంబర్ 24 (ప్రభాతవార్త) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని గురువారం మంగళగిరి ప్రధాన కార్యాలయంలో కలవడం జరిగిందని రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు ఒక ప్రకటన ద్వారాతెలిపారు. మంగళగిరి ప్రధాన కార్యాలయంలో బాబుని కలిసి రాజానగరం నియోజకవర్గంలో బర్ల తెలుగుదేశం పార్టీ తరపున చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ప్రజా సమస్యలపై పోరాడుతున్న విషయాన్ని బాబుదృష్టికి డాక్యుమెంట్ రూపంలో ఇవ్వడం జరిగిందని బర్ల తెలిపారు. అలాగే ఇటీవల కాలంలో నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ ప్రారంభించడం,దానిపై అధికార పార్టీతో కుమ్మక్కై సొంత పార్టీ వ్యక్తులు అన్నా క్యాంటీన్ నిర్వీర్యానికికుట్ర చేయడం వంటి విషయాలపై ఆధారాలు సేకరించి ఎవరెవరు కుట్ర దారులు ఉన్నారన్న ఆధారాలతో బాబుకి డాక్యుమెంట్ రూపంలో వివరిస్తూ ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నిర్వహించు అన్నా క్యాంటీన్ కి పార్టీ అండదండలు ఉండాలని ఒకరిద్దరు పార్టీ ద్రోహుల నుంచి అన్నా క్యాంటీన్ కాపాడి నిర్విఘ్నంగా కొనసాగేలా చూడాలని చంద్రబాబుని కోరడంతో దీనిపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వారు చెప్పడం జరిగిందని బర్ల బాబురావు తెలిపారు.



# బీసీ సామాజిక చైతన్య సభను విజయవంతం చేయాలి



అంబాజీపేట, నవంబర్ 24, ప్రభాతవార్త : ఈ నెల 27న ఏలూరులో జరిగే బీసీ సామాజిక చైతన్య సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర స్వచ్ఛభారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం, జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు చెల్లంగి త్రినాధ రావులు పిలుపునిచ్చారు. మండలంలోని కముజువారిలంకలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు పులిమే రాజారావు అధ్యక్షతన పార్టీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాల పాలనలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మనసుకుని వాడుకున్నారే తప్ప, బీసీల స్థితిగతులను అధ్యయనం చేసినటువంటి పరిస్థితులు లేవని, ఇటువంటి పరిస్థితుల్లో బీసీలు సామాజిక చైతన్య ఏర్పాటు చేయవలసినటువంటి అవస్థ ఎంతైనా అవసరం ఉందన్నారు. వైసీపీ పాలనలో కుల కార్పోరేషన్లకు నిధులు, సబ్సిడీ రుణాలు, విద్యా, ఉద్యోగ నియామకాలు, వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు, సంక్షేమ హాస్టళ్లకు నిధులు, విదేశీ విద్యా రుణాలు సబ్ ప్లాన్ నిధులు లేవన్నారు. ఇదా వైసిపి ప్రభుత్వ సామాజిక న్యాయం అంటూ ప్రశ్నించారు. చలో ఏలూరు కార్యక్రమానికి మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం బొక్కా బాబూరావు ఆధ్వర్యంలో “చలో ఏలూరు” పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోట బాలకృష్ణ, ఓబీసీ మోర్చా కన్వీనర్ పెచ్చెట్టి గణేష్, కో- కన్వీనర్ మానేపల్లి సాయిబాబు, స్వచ్ఛభారత్ కో- కన్వీనర్ గంటి నాగ దుర్గారావు, నాయకుడు అప్పన గణపతి రావు, బచ్చు వీర వెంకట సత్యనారాయణ మూర్తి, నేరేడుమిల్లి వెంకటేశ్వరరావు, గుత్తుల స్వామి, కముజు శ్రీనులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణాలు.. శ్రీరామ నామ స్మరణలతో.. మారు మ్రోగిన గ్రామాలు

గండేపల్లి నవంబర్ 24 (ప్రభాతవార్త): కార్తీక మాసం ఆఖరి రోజు పాడ్యమిని పురస్కరించుకొని గండేపల్లి మండలం మల్లేపల్లి, ఉప్పలపాడు, పలు గ్రామాలలోనూ శివాలయాలు, రామాలయాల వద్ద శివనామస్మరణలు, శ్రీరామనామ స్మరణలతో, మారుమ్రోగాయి. భక్తులు తెల్లవారుజామునే కోనేరులు, చెరువులు, కాలువల వద్ద స్నానాలు ఆచరించి, కార్తీక దామోదరుని పూజించి ,జ్యోతులు వెలిగించి, నీటిలో వదిలి పోలి స్వర్గం కథను చదివి పూజా విధానం పాటించారు. అదేవిధంగా మల్లేపల్లిలోని పాతూరు, కొత్తూరు నీలకుండీలపేట, అన్నపురాజుపేట రామాలయాల వద్ద నెల రోజుల పాటు నగర సంకీర్తనలు నిర్వహించి ఆఖరి రోజున చిన్నారుల తలపై జ్యోతులతోనూ, సన్నాయి మేళాలు, బాణా సంచాలతో, భజనలు చేస్తూ స్వామివారిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.కార్తీకమాసం నెలరోజుల పాటు రామాలయాల వద్ద స్వామివారికి మేలుకొలుపు, పవళింపు సేవ, జ్వాలా



తోరణం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, నగర సంకీర్తనలు చేయడం జరిగిందని, ఉప్పలపాడు శివాలయం పూజారి చంద్రమౌళి సుబ్బారావు శర్మ, మల్లేపల్లి గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ, భజన గురువు రామకుర్తి సత్తిబాబు గురువు, వైష్ణవ దాసు నాగేశ్వరరావు, కొప్పుల రామకృష్ణ,దార్లంక వీరబాబు,వెలిది వెంకటరత్నం లు పాల్గొన్నారు

# ప్రశంసా పత్రం అందుకున్న శ్యామ్ మాష్టారు:

ఆత్రేయపురం, నవంబర్ 24( ప్రభాత వార్త ) :డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రపంచ ప్రఖ్యాతి ఇంద్రజాలికుడు శ్యామ్ జాదుగర్ రామచంద్రాపురంలో మంగళవారం రాత్రి జరిగిన 30వ జాతీయ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి ఇన్ స్పైర్ ప్రాజెక్ట్ పోటీల ముగింపు సమావేశంలో విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అనే అంశం పై ఇచ్చిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుని ఆలోచింప చేసింది. ఈ సందర్భంగా శ్యామ్ కళ్ళ పై కరాచీ రవ్వ వేసుకుని కత్తితో చేసిన విన్యాసాలు, ఒక అమ్మాయి తల పై పెద్ద మంట పెట్టి టీ కాచిన ఆ అమ్మాయి చాల చల్లగా వుంది అనేప్రదర్శన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని లేపాయి. అనంతరం శ్యామ్ ను ప్రశంసా పత్రం తో జిల్లా విద్యాశాఖాధికారి రవి శేఖర్ సత్కరించారు. కార్య



క్రమం లో కోనసీమ జిల్లా సైన్స్ అధికారి సుబ్రహ్మణ్యం, కాకినాడ సైన్స్ అధికారి శ్రీనివాస్, అమలాపురం ఉప విద్యాశాఖాధి కారి సాల్మన్ రాజు, సైన్సు కోఆర్డినేటర్ బ్రహ్మానందం,వివిధ మండలాల విద్యాశాఖాధికారులు పాల్గొని శ్యామ్ ను అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ సంబరాలు.

అమలాపురం, నవంబరు24,ప్రభాతవార్త : పిసిసి అధ్యక్షునిగా గిడుగు రుద్రరాజు, పిసిసి వర్కింగ్ పె)సిడెంట్గా జంగా గౌతమ్, ప)చార కమిటీ చైర్మన్ గా జివి హర్షకుమార్ నియమితులైన సందర్భంగా అమలాపురం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.స్థానిక గడియార స్తంబంసెంటర్లో పట్టణ కాంగె)స్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో కాంగె)స్ పార్టీ నాయకులు కార్యకర్తలూ బాణా సంచా కాల్చి స్వీట్స్ పంచి సంబరాలు జరుపు కున్నారు. రుద్రరాజు నాయకత్వంలో పార్టీకి మళ్లీ పూర్వ వైబవం వస్తుందని రాష్ట్రంలో కాంగె)స్ పార్టీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప)జలు కోరు కుంటున్నారని బాబి అన్నారు. నియోజకవర్గ ఇన్ చార్జ్ అయితాబత్తుల సుబాషిణి మాట్లాడుతూ రుద్రరాజు నాయకత్వంలో ఆంధ్రలో పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్ గాందీ, ప)ధాని అవుతారని అన్నారు. ఇంకా ఈ సంబరాలలో సినియర్ నాయకులు చీకట్ల అబ్బాయి , ఓబిసి



స్టేట్ ఎసి కన్వీనర్ డాక్టర్ల దేవరపల్లి రాజేంద్ర బాబు,పిసిసి డెలిగేట్స్ ముషిణి రామకృష్ణ, దోనిపాటి విజయ లక్ష్మి, మాచవరపు శ్రీ మన్ నారాయణ, రూరల్ మండల అధ్యక్షులు కుడుపూడి శ్రీను, షకీలా, పేరి శర్మ ,దామిసెట్టి జయ,జోగి అర్జున రావు,తోపెల్ల సుబ)మణ్యం,నిమ్మకాయల ప)సాద్,రెడ్డి బాబు, అడ్వకేట్ బాబి,రాయుడు రమణ,వెల్లేటి వెంకటేశ్వరావు, కట్టోజు శీ)ను, ఈతకోట సోమరాజు, పెట్టా రాంబాబు, కడలి సత్యనారాయణ, వసకా బాబు,రవి తదితరులు పాల్గొన్నవారు..

# రావులపాలెం ఎస్సైగా వెంకటరమణ

రావులపాలెం, నవంబరు 24 (ప్రభాతవార్త) : రావులపాలెం సబ్ ఇన్స్పెక్టర్ గా ఎమ్ వెంకటరమణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. భీమవరం ఎస్.బి నుండి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు, జూలై నెలలో గోపాలపురంలో జరిగిన సంఘటన నేపథ్యంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై భానుప్రసాద్ ను ఉన్నతస్థాయి అధికారులు బదిలీ చేసారు. అప్పటినుండి రావులపాలెం పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఎస్సై గా సురేంద్ర విధులు నిర్వర్తించారు, సుమారు మూడు నెలల తరువాత పూర్తిస్థాయి ఎస్సై గా వెంకటరమణ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామ న్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎస్సై గా భాద్యతలు స్వీకరించిన ఆయనకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



## రహదారి నిర్మాణం చేపట్టాలని బీజేపీ రాస్తా రోకో దర్నా

ఏలేశ్వరం నవంబర్ 24 (ప్రభాతవార్త): ఏలేశ్వరం మండలం రమణయ్య పేట నుండి జె.అన్నవరం వరకు ఆర్ అండ్ బీ రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని మండల బీజేపీ అధ్యక్షుడు ఏనుగు ధర్మరాజు ఆధ్వర్యం లో బీజేపీ కార్యకర్తలు,నాయకులు రోడ్డుపై బైఠాయించి,ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా లో బీజేపీ ఏలేశ్వరం మండల ఇంఛార్జి సింగిలిదేవి సత్తిరాజు , జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ ఏళ్ళతరబడి నిర్మించని ఈ రోడ్డున ఇటీవలే శంఖుస్థాపన చేసి , పని ఆపివేయడం జరిగిందని,అన్నవరం నుండి ఏలేశ్వరం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. గర్భిణీ స్త్రీలు,బాలింతలు నరకం చూస్తున్నారని తెలిపారు. రోడ్డు విస్తరణ కోసం 5 అడుగుల పునాదిని పూడ్చకుండ సేఫ్టీ రిబ్బన్స్ వేయకుండా గోతులను అలా వదలడం వల్ల వాహనదారులు అదుపు తప్పి గోతిలో పడే ప్రమాదం వుందని తెలిపారు.అధికారులు వెంటనే రోడ్డును, గోతులను , విస్తరణ పునాదిని పరిశీలించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. త్వరితగతిన రోడ్డు పనులు చేపట్టాలని అధికారులను కోరారు.



ఈ కార్యక్రమంలో బిజెపి నియోజక వర్గ ప్రోగ్రామ్ ఇంచార్జి దాకే కృష్ణారావు, యువ మోర్చ జిల్లా కార్యదర్శి కూరాకుల రాజా ,గుల్లంపూడి కొండలరావు, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కోట నూకరాజు, మండల ఉపాధ్యక్షులు పతివాడ వెంకటేశ్వరరావు, టౌన్ ఉపాధ్యక్షులు రెడ్డి లోవ రాజు,టౌన్ యువ మోర్చ అధ్యక్షులు గట్టిం సీతారాం, చిన్ని కృష్ణ, మదినే బాబ్జీ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహాయం పంపిణీ చేసిన శాసనసభ్యులు

అనపర్తి నవంబర్ 24 ప్రభాతవార్త : అనపర్తి శాసనసభ్యులు వైయస్సార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు కాబడిన 9 లక్షల 64 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను 12 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ లో లేని ఆరోగ్య సేవలు ద్వారా వైద్య సహాయం పొందిన పేద లబ్ధిదారులకు ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సహాయం చేస్తున్నారని, కొంత వరకు వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇన్చార్జి నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, అనపర్తి మండలం జడ్పిటిసి సత్తి



గీత వరలక్ష్మి వెంకటరెడ్డి, అనపర్తి మండలం ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి), బిసి బట్టరాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, అనపర్తి గ్రామ సర్పంచ్ వారా కుమారి, మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భజన గురువులకు ఘన సన్మానం

గండేపల్లి నవంబర్ 24 (ప్రభాతవార్త): కార్తీక మాసం పురస్కరించుకుని నెల రోజులపాటు నగర సంకీర్తనలు చేసిన భజన గురువులకు, అందుకు సహకరించిన వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పాతూరు రామాలయం వద్ద కొప్పుల రాంబాబు, చింతల రాంబాబు,దార్లంక వీరబాబు, వెలిది వెంకటరత్నం లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కొత్తూరు రామాలయం వద్ద గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ, వైష్ణవ దాసు నాగేశ్వరరావు, రామకుర్తి సత్తిబాబు తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దిడ్డి తాతాజీ, దిడ్డి చిన్న శ్రీను, రామకుర్తి నాగేశ్వరరావు, బిట్రా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## సత్యదేవుని హుండీ ఆదాయం లెక్కింపు.

### రూ,1కోటి,79 లక్షలు,82 వేల 234 ఆదాయం.

అన్నవరం నవంబరు24,(ప్రభాతవార్త )అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలు లెక్కింపు గురువారం ఉదయం ఈ ఓ. సత్యనారాయణ మూర్తి పర్యవేక్షణ లో నిర్వహించారు. శ్రీ సత్య దేవుని హుండీ ఆదాయం 15 రోజులకు రూ. ఒక కోటి, 79లక్షల, 82 వేల ,234 రూపాయలు ఆదాయం సమకూరింది. అలాగే బంగారం 281 గ్రాములు, వెండి 1.22 గ్రాములు, ఇతర విదేశీ కరెన్సీ వచ్చింది. కార్తీకమాసం నెలరోజుల గాను 3కోట్ల ,11లక్షల,13వేల,199రూపాయుల ఆదాయం సమకూరింది ఈ హుండీల లెక్కింపు కార్యక్రమం లో దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ , ఆలయ అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు, కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.సుబ్రమణ్యం,పెద్దాపురం డివిజన్ ఇన్స్పెక్టర్ సిబిఎన్ బాబు,కాకినాడ ఎన్డోమెంట్ జేఈ వై వి సుబ్బారావు, పి



ఆర్ వో కొండలరావు, దేవస్థానం అధికారులు, పురోహితులు, నాయి బ్రాహ్మణులు, సేవా సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నలుగురు అరెస్ట్..

అంబాజీపేట, నవంబర్ 24, ప్రభాతవార్త : వివాహితపై భర్తతోపాటు అతని కుటుంబ సభ్యులు హత్యాయత్నానికి ప్రయత్నించడంతో నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎ.చైతన్యకుమార్ తెలిపారు. అంబాజీపేటకు చెందిన నిట్టాల నాగవెంకట సత్యసూరజ్ కు రెండేళ్ల క్రితం కొత్తపేటకు చెందిన వీరవెంకట లక్ష్మీదుర్గ పుష్పవల్లితో వివాహం జరిగిందన్నారు. అప్పటి నుండి భర్త నిట్టాల నాగ వెంకట సత్యసూరజ్, బావ నాగ సాయి కృష్ణకుమార్, మామ బదిరీనారాయణ, అత్త శేషారత్నంలు తీవ్రంగా వేధించి, బెదిరించేవారన్నారు. ఈ నేపథ్యంలో 15 నెలల క్రితం పుష్పవల్లికి బాబు జన్మించాడని అప్పటి నుండి పుట్టింటిలోనే ఉండిపోయిందన్నారు. ఈ నెల 13వ తేదీన తన పుట్టిల్లు అయిన కొత్తపేట నుండి అత్తిల్లు అయిన అంబాజీపేటకు పెద్దల సమక్షంలో వచ్చిందన్నారు. ఇక్కడకు వచ్చినప్పటి నుండి భర్త, బావ, మామ, అత్తలు పుష్పవల్లిని తీవ్రంగా వేదించి బుధవారం రాత్రి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఎస్సై తెలిపారు. పుష్పవల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి భర్త, బావ, మామ, అత్తలను అరెస్టు చేసినట్లు ఎస్సై చెప్పారు.

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### -తీరు మారకపోతే ఉపేక్షించను -శానిటరీ ఇన్స్పెక్టర్లకు కమిషనర్ హెచ్చరిక

కాకినాడ సిటీ, నవంబర్ 24,(ప్రభాతవార్త) : పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదని నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్ స్పష్టం చేశారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్ తో కలిసి గురువారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనేక ప్రాంతాల నుంచి శానిటరీ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణా లోపంపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కొన్నిచోట్ల సచివాలయ కార్యదర్శులపై బాధ్యతలు వదిలిపెట్టి కొంతమంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఫిర్యాదులు,ఆరోపణలకుఆస్కారం లేకుండా పనితీరు మెరుగుపరుచుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఇకపై పారిశుధ్యం పై తాను ప్రత్యేక పర్యవేక్షణ చేస్తానని, ఎలాంటి లోపం కనిపించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు,ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



**పారిశుద్ధ్య పనుల పరిశీలన**

కాకినాడ రామకృష్ణారావుపేట ప్రాంతంలో కమిషనర్ కే. రమేష్ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఆ ప్రాంతంలో ఒక టీ దుకాణం యజమాని డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోకుండా టీ గ్లాసులను రోడ్డు పక్కనే వేయడానికి గుర్తించారు. మరోసారి ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. స్థానికంగా రోడ్డు ప్రక్కన చెత్త వేయడాన్ని గుర్తించి అక్కడి శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ ఉద్యోగులకు సూచనలు ఇచ్చారు.

## రైతు భరోసా కేంద్రాలలో మెరుగైన గిట్టుబాటు ధర లభిస్తుంది : సబ్ కలెక్టర్ ముక్కంటి

అయినవిల్లి, నవంబర్ 24 ( ప్రభాత వార్త ) : ధాన్యానికి రైతు భరోసా కేంద్రాలలో మెరుగైన గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కొత్తపేట డివిజన్ సబ్ కలెక్టర్ ముక్కంటి విజ్ఞప్తి చేశారు. అయినవిల్లి మండలం నేదునూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ఆయన గురువారం పరిశీలించారు. పొలాల్లో ఆరబెడుతున్న ధాన్యం దిగుబడి , అమ్మకం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను గిట్టుబాటు ధరకి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని , హమాలీ చార్జీలు , రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తాము పండించిన ధాన్యానికి మెరుగైన గిట్టుబాటు ధర కోసం తమ దగ్గరలోని రైతు భరోసా కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలన్నారు. దళారీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రైతు భరోసా కేంద్రాలలో తేమ శాతం కొలిచే ఆధునిక యంత్రాలు ఉన్నాయని, రైతులు మోసపోయే అవకాశం ఉండదన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన నిర్దేశించిన సమయంలోపుగానే నగదును సదరు రైతుల



అకౌంట్లలోనికి నేరుగా వేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి కొన్ని ధాన్యం శాంపిల్స్ ను పరిశీలించారు. 17శాతంలోపు తేమ ఉన్న ధాన్యాన్ని మిల్లులకు వెంటనే పంపించాలని అధికారులను ఆదేశించారు. వర్షంలో తడిచిన దానిని పరిశీలించి మేరక ప్రాంతంలో ఆ ధాన్యాన్ని ఎండబెట్టుకోవాలని రైతులకు సూచించారు. తడిసిన పనలమీద దాన్యం మొలకెత్తకుండా , రంగు మారకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచ్చిగారి చేయాలని మండల వ్యవసాయ అధికారి వై. శోభ రైతులకు సూచించారు. సబ్ కలెక్టర్ వెంట తాసిల్దార్ హుస్సేన్ , వీఆర్వో ఉమామహేశ్వరరావు , కార్యదర్శి జి వి వి ఎస్ మూర్తి , అగ్రికల్చర్ అసిస్టెంట్ రమణ , సీఈవో లక్ష్మణరావు , రైతులు , ధాన్యం కొనుగోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండుకుదురులో ఉచిత దంత వైద్య శిబిరం

అయినవిల్లి, నవంబర్ 24 ( ప్రభాత వార్త ) : మండలంలోని కొండుకుదురు గ్రామంలో అమలాపురానికి చెందిన సాయి సంజీవిని ఆసుపత్రి వారి సౌజన్యంతో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ చిలుకూరి పవన్ కళ్యాణ్ రోగులకు దంత పరీక్షలు చేసి, టూత్ పేస్టులు , మందులు పంపిణీ చేసి, దంత సంరక్షణపై అనేక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రోజుకు రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని (ఉదయం, రాత్రి), ఏదైనా ఆహారం తీసుకొన్న వెంటనే నోటిని నీటితో పుక్కిలించాలని తెలిపారు. ఏదైనా దంత సమస్యలు ఉంటే వెంటనే అశ్రద్ధ చెయ్యకుండా దంత వైద్యున్ని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎంపిటిసి గుర్రాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ నిత్యం పనులతో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారని తెలిపారు. మానవుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే జీవితంలో తాను అనుకున్నది సాధించగల్గుతాడని , తన దైనందిన జీవితం సాఫీగా జరిగిపోతుందని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని



అన్నారు. కాగా ఈవైద్య శిబిరంలో సుమారు 200మందికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈశిభిరంలో డాక్టర్లు రుద్రరాజు సాయిశిల్ప , యాళ్ళ సతీష్ , సాయి సంజీవని ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలు అందించారు.

## రేపు రాజ్యాంగ దినోత్సవ వేళ మాలల ఆత్మీయ సమ్మేళన సమావేశం

అమలాపురం రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త : భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల నవంబరు 26 న రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న సందర్భంగా జయప్రదం చేయడానికి అధిక సంఖ్యలో విచ్చేయాలని మాలల ఆత్మీయ సమ్మేళన కలయిక సమావేశం అందరూ తరలి వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని , ఈ సమావేశం ఏ వర్గాని కి గాని,పార్టీలకు గాని,మతాలకు గాని వ్యతిరేకం కాదని, ఈ సమావేశానికి సభా వేదిక ను అమలాపురం ఎర్ర వంతెన దిగువన ఏర్పాటు చేశామని డా.భీ ఆర్ అంభేడ్కర్ కోనసీమ జిల్లా సాధన సమితి చైర్మన్ డిబి లోక్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి బాబూరావు, కన్వీనర్ ఇసుకపట్ల రఘుబాబు, అలాగే సమితి ప్రతినిధులు భి.బాలరాజు, అయితాబత్తుల సుభాషిణి ,నక్కా చంద్ర శేఖర్,రేవు తిరుపతి రావు, నక్కా సంపత్ కుమార్,పెనుమాల చిట్టిబాబు, గెద్దం సురేష్ బాబు, ఆర్గనైజేషన్ కో ఆర్డినేటర్ ఉండ్రు బాబ్జీ తదితరుల పిలుపు మేరకు వారి ఆధ్వర్యంలో జరిగే ఈ ఆత్మీయ సమ్మేళన సభకు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు.

## రేపటి తరానికి కాబోయే శాస్త్రవేత్తలుగా ఎదగాలి..

### ఆకట్టుకున్న విజ్ఞానిక ప్రదర్శన..


అంబాజీపేట,నవంబర్ 24, ప్రభాతవార్త. : రేపటి తరానికి కాబోయే శాస్త్రవేత్తలుగా ఎదగాలని, ఉన్నత పాఠశాల స్థాయిలోనే ఆలోచింపచేసే విజ్ఞానిక ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు అభినందనీయులని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మిలు అన్నారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు స్వయంగా తయారు చేసిన 120 రకాల విజ్ఞానిక ప్రదర్శనలను వీరు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీర హనుమంతరావు మాట్లాడుతూ ప్రాథమిక జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారి ఆలోచనలకు పదును పెట్టేందుకు నిర్వహిస్తున్న సైన్స్ ఫేర్ లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు చేపట్టిన విజ్ఞానిక ప్రదర్శనలో ప్రొజెక్టర్, సోలార్ పవర్ సేవింగ్, ఫుడ్ కాంపోనెంట్, రైన్ వాటర్ హార్వెస్టింగ్, చెట్లను రక్షించడం, చెత్త నుండి ఆరోగ్యం స్వచ్ఛభారత్, వెంటిలేటర్, ఉ



ప్పు నీటితో విద్యుత్తు సరఫరా, ప్రమాదాలను నివారించేందుకు రహదారి మార్గాల్లో సిగ్నల్స్ ఏర్పాటు, డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ సాగులో సేంద్రియ,ఎరువుల వాడకం, ఆటోమేటిక్ టెల్లర్ మిషన్ల వినియోగం, రక్షణ రంగంలో వాడే మిస్సైల్స్, విత్తనాలు వెదజల్లే యంత్రాలు వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలు ప్రదర్శనలను ఎంపిక చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

## ఇల్లు కోల్పోయిన వారికి భరోసానిచ్చిన....బండారు

కొత్తపేట నవంబర్ 24 (ప్రభాత వార్త) స్థానిక బాలయోగి పేట లో బుధవారం నాడు జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్ళు దగ్నమైన పాలంగి వెంకన్న కుటుంబాన్ని పరామర్శించారు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అగ్నిప్రమాదంలో ఇళ్ళు కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం, నిత్యావసర సరకులను అందించడం జరిగింది. సర్వం కోల్పోయిన ఇలాంటి బాధితులను ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామ సర్పంచ్ జయలక్ష్మి భాస్కరావు ,కంఠంశెట్టి శ్రీనివాస్, , విళ్ళ మారుతి, పాలంగి ఆశీర్వాదం, పాలంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

